క్లుప్తంగా

ఐఎన్‌టీయూసీ కార్యదర్శిగా అప్పారావు



నియామకపత్రం అందుకుంటున్న అప్పారావు

సత్తుపల్లిరూరల్: ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా కార్యదర్శిగా కిష్టారం గ్రామానికి చెందిన నరుకుళ్ల అప్పారావును నియమిస్తూ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో మంగళవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ సున్నా రామకృష్ణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సుబ్బారెడ్డిలు అభినందించారు.

ఏపీజీవీబీ సేవా కేంద్రం ప్రారంభం

ముదిగొండ: ముదిగొండలో ఏపీజీవీబీ బ్యాంకుమిత్ర ఖాతాదారుల సేవాకేంద్రాన్ని బ్యాంక్ మేనేజర్ రవిచంద్ర మంగళవారం ప్రారంభించారు. బ్యాంకుమిత్రలు రాము, కల్యాణి, పావని, నాగమణి పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సత్తుపల్లి బస్టాండ్ సెంటర్, ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలోని సుమారు 200 మంది నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దొడ్డా కృష్ణయ్య, పెనుకొండ రమేష్, శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, దారా కృష్ణారావు, గంధ్ర సోమిరెడ్డి, రవి, మురళీ, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

సత్తుపల్లిరూరల్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితా సమూల మార్పులపై తహసీల్దార్ శ్రీనివాసరావుకు మంగళవారం టీడీపీ నాయకులు వినతిపత్రం అందించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, పారదర్శకంగా వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీఎల్ఓ పోలింగ్ బూత్‌ల వారీగా సర్వే నిర్వహించేటప్పుడు సంబంధిత ఓటర్ అందుబాటులో లేకపోతే సంబంధిత అధికారి పేరు, ఫోన్ నంబర్, స్లిప్ తయారు చేసి ఇంటి డోరుకి అతికించాలన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, మోరంపూడి రవి, శ్యామ్ సుధాకర్ పాల్గొన్నారు.

వీఆర్‌ఏల హర్షం..

బోనకల్: వీఆర్‌ఏలను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం వీఆర్‌ఏలు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల సంఘం నాయకులు మరీదు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేస్కేల్ వర్తింపచేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు, సిబ్బంది ఉన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ మృతికి సంతాపం



మోహన్‌రావు(ఫైల్)

వేంసూరు: వివిధ దినపత్రికల్లో 23ఏళ్ల పాటు పనిచేసిన వేంసూరుకు చెందిన మల్లెల్లి మోహన్ రావు(60) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. తెల్లవారు జామున తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయనను ఖమ్మం తీసుకెళ్తుండగా మార్గమధ్యలో కన్నుమూశారు. ఈమేరకు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు యూనియన్ల నాయకులు ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు.

పనివేళల సవరణ ఉత్తర్వులు రద్దుచేయాలి

ఎర్రుపాలెం: ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళల మార్పు ఉత్తర్వులను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, అనుమోలు కోటేశ్వరరావులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పని వేళలు మార్చాలంటే అభిప్రాయాలను సేకరించి నిర్ణయించాల్సి ఉందన్నారు. అలా చేయకుండా ఉత్వర్వులు జారీ చేయడం సరికాదన్నారు..

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మధిర: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మంగళవారం మధిర పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిపై చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధిర మున్సిపాలిటీలో పనిచేస్తున్న సాయి స్కూటీపై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ట్రాక్టర్ ప్రమాదవశాత్తు ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

అప్రమత్తతే..శ్రీరామరక్ష

వర్షాకాలంలో విద్యుత్‌తో జాగ్రత్త

- స్టార్టర్లు, మోటార్లతో రైతులు ఫైలం
- పరికరాల వాడకంలో అవగాహన అవసరం
- సొంత మరమ్మతులతో పొంచి ఉండే ప్రమాదం



సత్తుపల్లిటౌన్: వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలకు ఆస్కారం ఉంటుంది. వర్షాలకు స్తంభాలు ఒరిగిపోవడం, తీగలు పడిపోవడం, ఈదురు గాలులకు స్తంభాలు విరిగిపోవడం, పంట పొలాల్లో విద్యుత్ తెగిపోవటం.. అవగాహన రాహిత్యంతో కరెంట్ పనులు చేయడం.. నిర్లక్ష్యంగా విద్యుత్ తీగలను ముట్టుకోవటం వంటి సంఘటనలతో విద్యుత్ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో కరెంట్‌తో అప్రమత్తంగా ఉండటమే శ్రీరామరక్ష అని విద్యుత్‌శాఖ అధికారులు సూచిస్తున్నారు.

సొంత రిపేర్లతో ప్రాణాల మీదకు...

విద్యుత్ లైన్లకు ఆనుకొని ఉన్న స్తంభాల నుంచి నేలకు, గోడలకు విద్యుత్ ప్రసరించి కరెంట్ షాక్‌లకు గురయ్యే అవకాశం ఉంటుంది. ఇళ్లల్లో కుటుంబ సభ్యులు, పొలాల వద్ద రైతులు విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు. ఇళ్లు, వ్యవసాయ పొలాల వద్ద కొందరు సొంత రిపేర్లతో కరెంట్ పనులు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల ఇంటి గోడలు, విద్యుత్ స్తంభాలు, నేల అంతా తేమతో ఉంటాయి. ఈ తేమ ప్రభావంతో విద్యుత్ ప్రమాదాలకు ఆస్కారం ఉంటుంది. ఈ ఏడాది సత్తుపల్లి డివిజన్‌లో ఐదుగురు వరకు విద్యుత్ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో విద్యుత్ జాగ్రత్తలపై అధికారుల సూచనలు ఇలా ఉన్నాయి.

సత్తుపల్లి డివిజన్‌లో విద్యుత్ సర్వీసుల వివరాలు

గృహ వినియోగదారులు	1,02,465
వాణిజ్య సర్వీసులు	12,115
పరిశ్రమలు	694
చిన్నతరహా పరిశ్రమలు	122
వ్యవసాయ కనెక్షన్లు	32,977
ఇతర సర్వీసులు	2,766
మొత్తం సర్వీసులు	1,51,139 లక్షలు

అప్రమత్తత అవసరం



విద్యుత్ సంబంధిత సమస్యలు, ఫిర్యాదులను స్థానిక ఏఈ, లైన్‌మెన్, విద్యుత్ సిబ్బందికి తెలియచేయాలి. వర్షాకాలంలో విద్యుత్ పరికరాలపై అప్రమత్తంగా ఉండాలి. సర్టిఫైడ్ ఎలక్ట్రీషియన్‌లతోనే కరెంట్ పనులు చేయించుకోవాలి. కరెంట్ విషయంలో ఏమరుపాటు వద్దు. విద్యుత్ వైర్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

– ఎల్.రాములు, విద్యుత్ శాఖ డీఈఈ, సత్తుపల్లి

ఈ జాగ్రత్తలు పాటిస్తే మేలు

- వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలను ముట్టుకోవటం ప్రమాదమని గుర్తించాలి.
- పొలంలో రక్షణ కంచకు విద్యుత్ తీగలు తగలకుండా చూసుకోవాలి.
- ఎవరైనా షాక్‌కు గురైతే ఆతృతతో వెంటనే ముట్టుకోవద్దు. విద్యుత్ సరఫరా నిలిపివేశాకే రక్షించే ప్రయత్నం చేయాలి. కర్ర, ప్లాస్టిక్ వంటి వాటితో వైరును షాక్‌కు గురైన వ్యక్తి నుంచి విడదీయాలి.
- తడిసిన చేతులతో బోర్డు వద్ద స్విచ్‌లు వేయొద్దు.
- కరెంట్ తీగలు అతుకులు లేకుండా చూసుకోవాలి. ఉంటే ప్లాస్టర్ వేయాలి.
- మోటార్లు, పంపు సెట్లకు, ఇళ్లల్లో ఫ్యాన్లకు ఏదైనా సాంకేతిక సమస్య వస్తే సొంతగా సరిచేయడానికి ప్రయత్నించొద్దు.
- ఇళ్లలో దుస్తులు ఆరబెట్టే వైర్లను విద్యుత్ వైర్లకు కలపొద్దు.
- బహుళ అంతస్తుల్లో ఉన్నవారు సమీపంలో ఉన్న విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.
- తెగిపడిన విద్యుత్ తీగలు, వేలాడే తీగలు, వదులుగా ఉన్న కరెంట్ తీగలు గమనిస్తే విద్యుత్ శాఖాధికారులు సమాచారం అందించాలి.
- సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెట్టి మాట్లాడవద్దు.
- విద్యుత్ తీగల కింద పశువుల పాకలు వేయొద్దు.
- రైతులు వ్యవసాయ పంపుసెట్లు, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయాలి. స్టార్టర్ల డబ్బాల నీటిలో తడవకుండా చూసుకోవాలి.
- ఇళ్లు, వ్యవసాయ అవసరాలకు ఉపయోగించే కరెంట్ వైర్లకు అతుకులు లేకుండా జాగ్రత్త పడాలి.

విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి



మాట్లాడుతున్న నర్సయ్య

కల్లూరు రూరల్: విద్యార్థుల ఆరోగ్యంపై వార్డెన్లు జాగ్రత్త వహించాలని కల్లూరు డివిజన్ సహాయ సంక్షేమ అధికారి దారా నర్సయ్య కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాలు పడుతున్న క్రమంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హాస్టళ్ల సమీపంలో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులకు చిన్నపాటి అనారోగ్య సమస్య ఎదురైనా వెంటనే వైద్యపరీక్షలు చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో రవీందర్, సైదులు, వెంకటేశ్వర్లు, కిరణ్, ఎం.వెంకటేశ్వర్లు, హేమలత, ప్రసాద్, కరుణాకర్, విష్ణువర్ధన్‌రావు, ఎస్.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దళితులకు చేసిందేంటి?



మాట్లాడుతున్న సుధాకర్

సత్తుపల్లి: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వరుసగా మూడుసార్లు గెలిచి ఆయన అభివృద్ధి చెందారే తప్పా.. దళితులకు చేసిందేమీలేదని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాపారాలు చేస్తూ రాజకీయాల్లోకి వచ్చారని, ఎమ్మెల్యే సండ్ర రాజకీయాల్లోకి వచ్చి వ్యాపారాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఎన్ని గ్రూపులు ఉన్నా పార్టీ అభ్యర్థి విజయానికి అందరం ఐక్యంగా పని చేస్తామన్నారు. ఎమ్మెల్యేగా సండ్ర కాంగ్రెస్ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌ను తూలనాడుతున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్లు ఎస్‌కె.మౌలాలీ, దూదిపాల రాంబాబు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, తోట గణేష్, మందపాటి రవీందర్‌రెడ్డి, మారుతి బాబురావు, వినయ్‌బాబు, కూకలకుంట దయాకర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



సత్తుపల్లిటౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు

సత్తుపల్లిటౌన్: ఈశాన్య రాష్ట్రాలలోని వనరులను కార్పొరేట్ వర్గాలకు కట్టబెట్టేందుకే పాలకులు జాతుల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ఆరోపించారు. సత్తుపల్లిలోని నీలం రామచంద్రయ్య భవనంలో మంగళవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, మణిపూర్ అల్లర్లపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలని కోరారు. అనంతరం పట్టణంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోకినేపల్లి లలిత, ఎ.వెంకన్న, గంటా శ్రీనివాసరావు, కూకలకుంట రవి, కాటినేని శ్రీనివాసరావు, శరత్, కె.పుల్లారావు, రాజు, నర్సమ్మ, శ్రీను, దుర్గా, చల్లమ్మ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక పాతసెంటర్‌లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు రావుల రాజబాబు, మోరంపూడి పాండు, కొలికపోగు సర్వేశ్వరరావు, వెంకటేష్, బడే మీయా, కిరణ్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి



కొణిజర్లలో: ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు

కొణిజర్ల: మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అమానుష ఘటనలను అరికట్టడంలో విఫలమైన మణిపూర్ ప్రభుత్వాన్ని రాష్ట్రపతి తక్షణమే బర్తరఫ్ చేయాలని పీసీసీ సభ్యుడు ధరావత్ రామ్మూర్తి నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు, సర్పంచ్ సూరంపల్లి రామారావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నెల్లూరి రమేష్, కాశిమళ్ల భాస్కర్, గుడివాడ వెంకటేశ్వర్లు, రాజేష్, సురేష్, కాశిమళ్ల నాగేశ్వరరావు, గుండ్ల వెంకన్న, బాబు, తిరుమలరావు, బబ్లూ, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి



పాలాభిషేకం చేస్తున్న మైనార్టీ నాయకులు

కారేపల్లి: మైనార్టీల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, మైనార్టీ మండలాధ్యక్షుడు షేక్ గౌస్‌పాషాలు అన్నారు. మంగళవారం పార్టీ మండల కార్యాలయంలో మైనార్టీలకు లక్ష సాయం చేయటం హర్షనీయమని సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జామే మసీదు కమిటీ అధ్యక్షులు మున్నీరుద్దీన్, ఎండీ.సాదిక్‌అలీ, షేక్ షంషుద్దీన్, యాకూబ్ పాషా, షేక్ మీరా, సయ్యద్ అజ్మత్, నాయకులు ఆదెర్ల రామారావు, సాయిని తిరపతయ్య, మణికొండ నాగేశ్వరరావు, కరణ్‌సింగ్, తొగరు రమేష్, భూక్యా రాంకి, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి



బోనకల్: ఈవీఎంలపై అవగాహన..



ఏన్కూరు: మాట్లాడుతున్న తహసీల్దార్

బోనకల్: మండలంలోని అన్ని గ్రామాలలోని రైతు వేదికలు, పంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం ఈవీఎంలపై ప్రజలకు అధికారులు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమణి మాట్లాడుతూ.. ఓటు ఎలా వేయాలో తెలుసుకుని, ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఆర్ఐలు సత్యనారాయణ, లక్ష్మణ్ నాయక్, ఏపీఎం పద్మలత, కార్యదర్శులు పాల్గొన్నారు.

వివరాలు తెలియజేయాలి

ఏన్కూరు: బీఎల్ఏలకు వివరాలు ఈ నెల 26లోగా తెలియజేయాలని తహసీల్దార్ ముజాహిద్ కోరారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని పార్టీల రాజకీయ నాయకులకు స్థానిక రైతువేదికలో మంగళవారం ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించారు. పోలింగ్‌స్టేషన్‌లకు సంబంధించి ఏమైనా మార్పులు, చేర్పులు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుపై చర్చించారు. డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, ఆర్ఐలు రమేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన



మాట్లాడుతున్న దాసు

మధిర: మధిర శాఖా గ్రంథాలయంలో మంగళవారం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మధిర డివిజన్ అధ్యక్షుడు కోట వెంకట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బి దాసు హక్కుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఖమ్మం జిల్లా అడ్వైజర్ ఎం.యశోద, కుంచం కృష్ణారావు, ఎనుముల రుక్మిణి, మధిర లైబ్రరీయన్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జలగం అభిమానుల సంబురాలు



బాణాసంచా కాలుస్తున్న నాయకులు

సత్తుపల్లిటౌన్: కొత్తగూడెం ఎమ్మెల్యే ఎన్నిక కేసులో జలగం వెంకటరావును ఎమ్మెల్యేగా తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించటంతో సత్తుపల్లి రింగ్‌సెంటర్‌లో మంగళవారం అభిమానులు బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెలికాని సూరిబాబు, తుమ్మూరు శ్రీనివాసరావు, నాగళ్ల ప్రసాద్, బొంతు మాధవరావు, వేములపల్లి మధు, బాడిశ మల్లికార్జున్, సత్యం, సత్తిబాబు, రాగం సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, రాంబాబు, నాగులు, కృష్ణారావు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలు విజయవంతం



మధిర: వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది



ముదిగొండలో ఉచిత వైద్యశిబిరం..

మధిర: మండలంలోని తొండల గోపవరం రైతువేదికలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాల్గొని వ్యాధులకు చికిత్స అందించారు. షుగర్, బీపీ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పింగళి శిరీషా రామిరెడ్డి, సిబ్బంది లంకా కొండయ్య, భారతి తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: ప్రముఖ సంఘ సేవకురాలు కెప్టెన్ లక్ష్మి సెహగల్ వర్ధంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో ముదిగొండలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మిసెహగల్ చిత్రపటానికి ఐద్వా ప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్యశిబిరాన్ని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ప్రారంభించారు. ఖమ్మం లోటస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ వి లావణ్య వైద్యశిబిరంలో వైద్య సేవలు అందించారు. పరీక్షలు అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, మండల అధ్యక్ష, కార్యదర్శులు మందరపు పద్మ, పయ్యావుల ప్రభావతి, సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్‌ఎంపీపీ మంకెన దామోదర్, ఎంపీటీసీ కోలేటి అరుణ, సీపీఎం జిల్లా నాయకుడు వాసిరెడ్డి వరప్రసాద్, ఇరుకు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా కాంగ్రెస్..

ఏన్కూరు: కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు అండగా నిలుస్తుందని నాయకురాలు బానోతు విజయభాయి అన్నారు. మండల పరిధిలోని ఆరికాయలపాడులో మంగళవారం ఇంటింటికి తిరిగి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఆమె వెంట నాయకులు ఉన్నారు.

కారేపల్లి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీ వీరప్రతాప్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైరా నియోజక వర్గ నాయకులు, టీపీసీసీ సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరుతూ, ఆయన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మా సమస్యలు పట్టించుకోండి..

20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించట్లేదని, ఇప్పటికైనా వారి సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు వేడుకుంటున్నారు. వారు చేస్తున్న సమ్మెలో భాగంగా మంగళవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు పలు పార్టీ, సంఘాల నాయకులు సమ్మెకు మద్దతు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



కల్లూరు: సమ్మెకు మద్దతు తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు



కారేపల్లిలో..



ఎర్రుపాలెం: వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

తగ్గని వాన.. మునిగిన పొలాలు



బోనకల్: ముష్టికుంట్లలో నీట మునిగిన పత్తి మొక్కలు

రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. ఈ మేరకు పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. పత్తి మొక్కలు పూర్తిగా మునిగిపోయాయ. వరినార్లు కొట్టుకుపోయాయి. లో లెవల్ చప్టాలు, బ్రిడ్జీలపై నుంచి వరద ప్రవహిస్తుండటంతో పలు గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

– సాక్షి నెట్‌వర్క్



తల్లాడ: చెరువును తలపిస్తున్న వరిపొలాలు



కొణిజర్ల: పత్తిచేలో నిలిచిన నీరు



ముదిగొండ: ప్రధాన సెంటర్‌లో వరదనీరు